60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 11
17-3-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

# తీవ్రమవుతుందా? తుస్సుమంటుందా?

నడిపిన రాజకీయ పత్తగజంలాగా పార్టీ నత్వం పై విరుచుకుపడుతున్న ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుకు, మాజీ మంత్రిత్రయం అంకుశం మాదిరి తయారవుతాగందన్న ఆశ నిరాశే అయింది. వీరు ముగ్గురూ అసమ్మతివాద ఉద్యమం మొదలుపెట్టి వెందాడింది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో, శాసనసభ ఎన్నికలకు గడువు దగ్గరపడుతున్న తరుణంలో పార్టీలో విస్తృతమైన పలుకుబడి కల్గిన మూడు ప్రాంతాల సీనియర్ నాయకులు అలక ప్రారంభించడంతో, పరిణామాలు తీవ్రంగావుంటాయని అందరూ అనుకొన్నారు. నాయకత్వంపై కినుక వుండీ, నోరుతెరవడానికి సాహసించలేని శాసనసభ్యులు పలువురు. కాగలకార్యాన్ని చేయబోతున్న గంధర్వులవలె భావించి మాజీ మంత్రిత్రయాన్ని ఆరాధించారు. అయితే అసెంబ్లీ సమావేశాలు చివరిదశకు వచ్చినప్పటికీ అసమ్మతివాదుల కార్యక్రమాలు వేడందుకోలేదు సరికదా. దినదినానికి చప్పబడిపోతున్నాయి. రావాపు వంద మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతునిస్తారనే నమ్మకంతో వుండినారు అసమ్మతివాదులు. ఆ ధైర్యంతోనే వారు లెజిస్లేచర్ సమావేశానికి రిక్విజిషన్ నోటీసు ఇవ్వాలని సంకల్పించారు. కాని వందమందికాదుకదా - ఒక్కరు సైతం ఇప్పటివరకు బహిరంగంగా వీరితో చేతులు కల్పడానికి సాహసించడంలేదు. తెరవెనుక, రహస్యంగా కలిసి మాట్లాడటం తప్ప నేరుగా బయటపడడం వీరి వశం కావడం లేదు. సంతకాల సేకరణ మాటల రూపం నుండి, చేతల రూపానికి మారకపోవడానికి ఇదే కారణం.

అసమ్మతివాదం పట్ల తెలుగుదేశం పార్టీలో నెలకొన్న భయాలు కూడా క్రమంగా ఉపశమించాయి. మొదట్లో మాజీ మంత్రిత్రయానికి శాసనసభ్యులలోవున్న పలుకుబడి దృష్ట్యా, వారి తిరుగుబాటు బలహీన పడుతుందన్నది అందరి భయం. డాక్టర్ వెంకటేశ్వరరావు మాత్రం ఈ భయాలను మొదట్నుంచీ త్రోసిపుచ్చుతూ వచ్చారు. అసమ్మతి అనేపదం ఉచ్ఛరించే వారిని పార్టీనుండి బయటకు నెట్టివేయాలనే పట్టుదల ఆయనది. దీనికి తగినట్లే ఎన్. టి. రామారావుకూడా వీరిని గద్దెపోతం

## కాంగ్రెస్ కుమ్ము ఇంకా చల్లారలేదా?

పరిణామం పార్టీపై ఎంతో వుంటుందని ఆందోళన చెందారు. అందువల్లే చంద్రబాబునాయుడు, ఉపేంద్ర తదితర నాయకులు వారిని శాంతింప చేయడానికి ప్రయత్నించారు. తమతమ జిల్లాలలో అపారమైన అనుచరవర్గం వున్న ఈ మంత్రులు దూరమైతే, ఎన్నికలలో పార్టీ యంత్రాంగం కిరింద ఇమకట్టారు. ఎందరు ఎన్నివిధాల నచ్చచెప్పినా ఆయన వారితో మాట్లాడడానికి ఇష్టపడలేదు. 14 తేది ఉదయం వసంత నాగేశ్వరరావు తనని కల్సి ఇచ్చిన లేఖనుకూడా ఆయన సీరియస్‌గా తీసుకోలేదు. పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ గజపతిరాజు చేతికిచ్చి, నారాయం సెట్టింగుల పర్యవేక్షణకు వెళ్ళిపోయారు. లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఏర్పాటుచేసే ప్రశ్నే లేదు పొమ్మంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యేలకు తిరిగి టిక్కెట్లిస్తామనే హామీ ఇవ్వముగాక ఇవ్వనని చెప్పేశారు.

ప్రతిబలంలో పార్టీ బలకతైపోతున్నదని చంద్రబాబునాయుడు రంగంలోకి దిగి మాజీమంత్రులందరినీ ఒకచోట కూరేసి ప్రకటన ఇప్పించారు తప్ప, ఎన్. టి. రామారావు నుంచి మాత్రం వీరి ప్రస్తావన ఏ రూపంగానూ రావడంలేదు.

ఈ పరిస్థితులలో అసమ్మతి వాదం తుస్సుమనిపోతుందా లేక తీవ్రతరమౌతుందా అన్న విషయం తేలడంలేదు. మాజీ మంత్రులు ముగ్గురుమాత్రం తమ కోర్కెలు నెరవేరకుండా అధిష్ఠానవర్గంలో రాజీపడే ప్రశ్నే లేదన్న పంతంలో వున్నారు.

—కారవ 7 వ పేజీలో

శ్రీ వెంకటరమణ ఎంటర్‌ప్రైజెస్
Registered No. 6086
వెంకటరమణ బిల్డింగ్స్, పొగతోట-నెల్లూరు.

## శ్రీవారి కాలని

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి D.T.P. అప్రూవల్ లేఅవుట్ చేసి ప్లాట్లు అమ్మబడును. నెలసరి వాయిదా పద్ధతిలో నెల ఒకటింటికి రూ. 100/-లు 70నెలలు మాత్రమే చెల్లించవలయును, ప్రతినెల 10 తేది సాయంకాలం డ్రా జరుపబడును. డ్రా లో గెలుపొందిన వారు తదుపరి వాయిదాలు చెల్లించనవసరములేదు. మా శ్రీవారి కాలనీలో 1400 ప్లాట్లుకలవు. ప్రతిప్లాటు విస్తీర్ణం 33⅓ అంకణములు (60'×40') పొదలకూరురోడ్డుకు అనుకొనియున్న సింహపురి పబ్లిక్ స్కూలుకు అనుకొని యీ ప్లాట్లు వున్నవి. రూ. 500/- డిపాజిట్ చేసి మీరు కోరిన ప్లాటు రిజర్వ్ చేసుకొనవచ్చును. పూర్తిగా రూ. 7000/-లు చెల్లించిన అప్పుడే ప్లాటు రిజిస్టరు చేసుకొనవచ్చును. వారినంబరు ప్రతినెల డ్రాలో కలుపబడును. వారికి డ్రాలో వచ్చినయెడల వారుచెల్లించిన రూ 7000/- వాపసు యివ్వబడును.

### శ్రీవారి కాలనీకిగల సౌకర్యములు

మా శ్రీవారి కాలనీకి లేఅవుట్ రింగ్‌రోడ్డుకలవు. 33'-40'-60' ల రోడ్లు కలవు. కాలనీకి దక్షిణపువైపున విమానాశ్రయము నిర్మించుటకు ప్రభుత్వమువారు స్థలము కేటాయించియున్నారు. ప్లాట్లు D.T.P. అప్రూవల్ చేయించి యివ్వబడును. శ్రీవారి కాలనీ చాలా యెత్తయిన ప్రదేశములో వున్నది. మంచినీరు, కరెంటు వసతులు కలిగి మంచి వాతావరణము, ప్రతి 10 నిముషములకు బస్ సౌకర్యము కలదు. 18-19-33-36 నం. టౌను బస్‌లు పోవుచుండును. అన్నవాద నరసింహకొండ మధ్యలో పెన్నానదిపై నిర్మించియున్న వంతెనను అనుసరించి బాంబే to మద్రాసు రోడ్డు. మా శ్రీవారి కాలనీకి తూర్పువైపునపోయి G.N.T. రోడ్డులో కలియుచున్నది. దీనిని మాస్టరు ప్లానులో రూపించియున్నారు.

—వివరములకు—

శ్రీ షిర్డిసాయి ఎంటర్‌ప్రైజస్
14-184 దేవిరెడ్డివారివీధి, బందుపార్కుకి (పక్కసందు)
ట్రంకురోడ్డు-నెల్లూరు.

బి. గంగాధరరెడ్డి మేనేజింగ్ పార్టనర్

ప్రథమ లక్కీ డ్రా 10-4-1989 తేది సోమవారం 6 గంటలకు జరుగును. వెంటనే మా ఆఫీసులో సంప్రదించి వివరములు తెలుసుకొనవచ్చును.

NOTE : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనిబంధనలకు లోబడి D. T. P. అప్రూవల్ లేఅవుట్ చేసిన ప్లాటు కాబట్టి మా ప్లాటు కొన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు లోను తీసుకొను అవకాశమున్నది.

# పినాకిని తీరం

## ఎన్ని పేర్లు పెడతారు?

[illegible]

## "ఛీ పో" అనలేదా?

[illegible]

## నిష్కపటపు మాట

[illegible]


WE REPRESENT

**SITA WORLD TRAVELS**

FOR

Group tours to Singapore, Kuala Lumpur, Bangkok & Hong Kong.

Departure dates: 21 April, 12 May, 26 May, 16 June, 21 July, 18 August. 15 September, 6 October. 17 November, 8 December, 22 & 29 December.

Contact:

**Sri Sai International Travels**

Hotel Ajanta - Trunk Road

Nellore - 524 001 Telephone: 7030




12 తేది నాయుడుపేటలో [illegible] కాంగ్రెస్ సభలో [illegible]

## కరువు పర్యటన (5వ పేజీ తరువాత)

[illegible]


SEARS ELCOT TELEVISIONS



- ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభవాయిదా పద్ధతి కలదు.
- పాతధరలకే లభించును

అథరైజ్డ్ డీలర్స్:

కైవల్య ఎలక్ట్రానిక్స్

(శ్రీనివాసమహాల్ ఎదుట) నెల్లూరు-1

RAMYA Advts.


Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001